జైల్లో ఉన్నా... చంద్రబాబు నాయకుడే..!

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, రాష్ట్రం నాశనం కాకుండా, ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఏడు పదుల వయసులో ప్రజల పక్షాన పోరాడుతుంటే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిన చంద్రబాబు నాయుకుడేనని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గలో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గౌతు శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారంతో తొమ్మిదో రోజు కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష కోట్లు అవినీతి చేసి జైలు జీవితం అనుభవించిన వ్యక్తి దర్జాగా బయట తిరుగుతుంటే ఏ తప్పు చేయని చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రం, దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న తెలుగు వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చంద్రబాబును జైలు పాలు చేయడం అన్యాయమని నిరసనలు చేస్తున్నారని చెప్పారు. ఏ తప్పు చేయని చంద్రబాబుకు బైల్ రాకుండా జగన్మోహన్రెడ్డి చూస్తున్నారని, వాయిద్యాల మీద వాయిదాలు వేస్తూ ఇబ్బందులు గురి చేయడం తగదన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గౌతు శివాజీ, రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, గిరిజన నాయకులు సవర రాంబాబు, శంకరరావు, చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ లక్ష్య కుమారి మాజీ జెడ్పీటీసీ గౌర అప్పారావు, హరికృష్ణ, తిరుపతి, పవన్, జంగమయ్య, ఉమశంకర్, మోహన్, సుధాకర్, రామకృష్ణ, మోహనరావు, నాగేంద్ర, పాపారావు,సవర సోమేశ్వరరావు, బాలరాజు, పున్నయ్య, రాజేష్, ఖేదరరావు , గిరిజన మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యుదయ సాహిత్య ఉద్యమ వేగుచుక్క గురజాడ

- అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ (అరసం)

విశాలాంధ్ర-గార (శ్రీకాకుళం) : అభ్యుదయ సాహిత్య ఉద్యమ వేగుచుక్క గురజాడ అప్పారావు అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం సాయంత్రం శ్రీకాకుళం నగరంలోని స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన గురజాడ జయంతి సమావేశం అరసం జిల్లా అధ్యక్షులు నల్లి ధర్మారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మానవుడిని కేంద్రంగా చేసుకుని సాహిత్యం సృష్టించడం గురజాడ గొప్పతనమన్నారు. తెలుగు సాహిత్యంలో వచ్చిన అనేక ఉద్యమాలలో అభ్యుదయ కవిత్వోద్యమం తెలుగు సాహిత్యంపై అత్యంత, అత్యధిక కాలం ప్రభావం చూపిందని, ఇది 1930 సంవత్సరంలో తెలుగు సాహిత్యంలో ప్రవేశించిందని అన్నారు. ఈ ఉద్యమానికి ప్రధాన నేపధ్యం మార్క్సిస్టు సిద్ధాంతమని, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, త్రిపురనేని రామస్వామి చౌదరి, చిలకమర్తి లక్ష్మి నర సింహం, గరిమెళ్ళ సత్యనారాయణ (మాకొద్దీ తెల్ల దొర తనం) లాంటి మహామహుల పై దీని ప్రభావం పడిందన్నారు. 20వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయి గిడుగు రామ్మూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారని, వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో అలసట ఎరగకుండా తలపడ్డారని తెలిపారు. గిడుగు వాదనాబలానికి, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి ఎంతగానో వినియోగపడ్డాయన్నారు. రచయిత, కవి నల్లి ధర్మారావు మాట్లాడుతూ 1892లో గురజాడ కన్యాశుల్కం నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారని,మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చిందని,దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికిందని అన్నారు. 1896లో ప్రకాశిక అన్న పత్రికను మొదలుపెట్టి, 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రుల ద్వారా ప్రచురించి, మహారాజా ఆనంద గజపతికి అంకితం ఇచ్చారని

తెలిపారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ నాటి బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశంలో పాలించే క్రమంలో కొన్ని పద్ధతులు పాటించేవారని, నేటి పాలకులు ప్రజలను పాలించకుండా దోచుకుంటున్నారని అన్నారు. ఎన్నికల్లో గెలిచేది ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసమేనని అన్నారు. రచయితల భావజాలంతోనే ఇటువంటి సమాజాన్ని పారద్రోలి, సరికొత్త ప్రపంచానికి స్వాగతం పలకాలన్నారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శరత్, వి వి మూర్తి తదితరులు మాట్లాడారు.

ఉచిత ఆరోగ్య శిబిరానికి స్పందన

- ఎంపీ రామ్మోహన్ నాయుడు సహకారంతో ఏర్పాటు

విశాలాంధ్ర-అరసవల్లి: నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకర్స్, పట్టణ ప్రజల నుంచి శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఇందులో దాదాపు 100 మందికి ఆరోగ్య తనిఖీలు చేసి, అధిక బరువు, పోషకాహార లోపం ఉన్న వారిని గుర్తించారు. 12 వారాల్లో ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకునే అంశాలపై వారికి తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు ఢిల్లీ నుంచి ప్రత్యేక సందేశం విడుదల చేశారు. 'ఆరోగ్యవంతమైన సిక్కోలు' లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి గురువారం ఉదయం 6.30 గంటల నుంచి 8గంటల వరకు జరగనున్న ఈ శిబిరాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఆట పాటలతో బోధనా తరగతులు

విశాలాంధ్ర-రణస్థలం : యూత్ క్లబ్ బెజ్జిపురం అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు బెంగుళూరు వారి సహకారంతో నిర్వహించబడుతున్న స్కూల్ రెడీనెస్ బాలవికాస్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం యూత్ క్లబ్ బెజ్జిపురం జిల్లా కార్యాలయం వద్ద గార, శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల మండలాలలో 1, 2 తరగతులకు బోధిస్తున్న 45ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు కృత్యాధార బోధన పద్ధతులను ఆట పాట లతో, అభినయ గేయలతో రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి శోధన సంస్థ చీపురుపల్లి వారు రిసోర్స్ పర్సన్‌గా వచ్చి ప్రాథమిక ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా ఎచ్చెర్ల మండల విద్యాశాఖధికారి. కె.పున్నయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులతోనే ప్రారంభమవుతుందని తెలియ జేశారు. సంస్థ డైరెక్టర్ యం.ప్రసాదరావు ప్రాజెక్టు వివరాలను తెలియజేస్తూ ప్రాథమిక పాటశాలలో చదువుతున్న విద్యార్థులకు కృత్యాధర బోధన మరియు అభినయ గేయాల బోధన చేయడం వలన విద్యార్థులు బాగా అభ్యాసించగలరని చెప్పడం జరిగింది. విద్యా వ్యవస్థ విద్యార్థి కేంద్రీకృతం గా ప్రయాణం చేయాల్సిన అవసరం వుందని, ఈ లక్ష్యం కోసమే యూత్ క్లబ్ పనిచేస్తుందన్నారు. సంస్థ కోశాధికారి జి.అప్పలనాయుడు విద్యార్థులు నమోదు పెంచడం లోనే పాటశాల భవిష్యత్తు ఆధారపడి వుందని వివరించారు. లెర్నింగ్ కోఆర్డినేటర్ టి.కరుణాకరరావు ప్రతీ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అని వారి ఎదుగుదలకు మనమందరం కృషి చేయాలని తెలియజేశారు. పిల్లలతో పాటు గా ఉపాధ్యాయులు కూడా ఆడుతూ, పాడుతూ పాటలు చెప్పాలి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.మాధవి ప్రాజెక్ట్ చేస్తున్న కార్యక్రమాలు ప్రాజెక్ట్ అభివృద్ధి పథంలో పిల్లలతో చేస్తున్న అన్ని కార్యక్రమాలు గురించి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ వై. శంకరరావు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఎ.రమణ మూర్తి ఆర్.కల్పన, యూ.మెహెర్‌వాణి, పి.అప్పల నాయుడు, బి.సంతోష్, సంస్థ సిబ్బంది, డిగ్రీ సోషల్ వర్క్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటింటా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం బైదలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని బోరుభద్ర, బూరగాం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామాల్లో వైద్యులు డాక్టర్ ఐ శ్రీధర్ వైద్య సిబ్బందితో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి రోగులను గుర్తించి. అక్కడకక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసారు. ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాడివలస కార్యదర్శిపై ఎంపీడీవో విచారణ

విశాలాంధ్ర-పొందూరు : తాడివలస పంచాయతీ కార్యదర్శి వెంకటరావు ఇంటిపన్ను లు పంచాయతీ ఖాతాకు జమచేయకుండా అవకతవకలకు పాల్పడ్డారంటూ తాడివలస గ్రామానికి చెందిన చిగులపల్లి లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఎంపీడీవో సీపాన హరిహరరావు తాడివలస పంచాయతీ కార్యాలయంలో గురువారం విచారణ చేపట్టారు. సచివాలయం కార్యాలయంలో ఫిర్యాదుదారుడు, గ్రామస్తుల సమక్షంలో కార్యదర్శి వెంకట రావు ముందు విచారణ చేపట్టారు. నాలుగువిడతలలో సుమారు 50 వేలు ఖాతాకు జమ చేసానని కార్యదర్శి చెప్పగా, పంచాయతీ బిల్లులు ఇవ్వకుండా ఇంటిపన్ను వసూలు చేస్తా రని గ్రామస్తులు ఫిర్యాదు చేస్తారు. దీనిపై సమాచార హక్కుచట్టం క్రింద సమాచారం అడిగినా ఇవ్వడంలేదని ఎంపీడీవోకు తెలిపారు. విచారణ సందర్భంగా ఫిర్యాదుదారుడు, గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విచారణ చేపట్టిన ఎంపీడీవో అడిగిన సమాచారం ఇప్పించడం జరుగుతుందని, విచారణ జరిపి నివేదిక ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుందని గ్రామస్తులకు ఎంపీడీవో తెలిపారు.

చంద్రబాబుకు మద్దతుగా శంకరన్న పోస్ట్ కార్డు ఉద్యమం

నియోజకవర్గ మొత్తం మీద 5000 పోస్ట్ కార్డులు రాజమండ్రికి పోస్ట్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: అక్రమ కేసులో అరెస్టు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మద్దతుగా టిడిపి యువ నాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ పార్టీ ఆదేశాల మేరకు అనేక నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు. గృహనిర్బంధం చేసినా జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించినా ఎటువంటి భయానికి లోను కాలేదు. తమ నాయకునికి అండగా నిలవడమే లక్ష్యంలో భాగంగా ర్యాలీలు, రిలే నిరాహార దీక్షలు, కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నారు. భాగంగానే రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు మద్దతుగా బాబు తోనే నేను అనే పేరిట పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఇన్నాళ్ళూ మీరు మాకు అండగా ఉన్నారు. ఇప్పుడు మేము మీకు అండగా ఉంటాం' అని చంద్రబాబుగారితో చెప్పండి. నారా చంద్రబాబు నాయుడు గారు, స్నేహ బ్లాక్, సెంట్రల్ జైలు, రాజమహేంద్రవరం,తూర్పుగోదావరి జిల్లా. పిన్ కోడ్: 533101తో నియోజవర్గం మొత్తం మీద 5000 మందితో పోస్ట్ కార్డులు రాయించి బుధవారం పోస్ట్ చేయించారు. శంకర్ చేస్తున్న పోరాటాలు, ఉద్యమాలు టిడిపి నాయకుల్లో, కార్యకర్తల్లో స్ఫూర్తిని నింపుతున్నాయి. తమ నాయకుడు క్షేమంగా బయటకు రావాలని శంకరన్న చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో అంతటా హర్షాతి రేఖాలు వ్యక్తం అవుతున్నాయి.

పారిశుద్ధ్య కార్మికులకు జాకెట్స్ పంపిణీ

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు ఆ ప్రాన్స్ (గుర్తింపు పొందిన జాకెట్స్)ను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ నాగేంద్రబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించేటప్పుడు ఈ ప్రాన్స్ దుస్తులు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశాన్ని ప్రేమించడమే గురజాడకు నిజమైన నివాళి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : దేశమును ప్రేమించుమన్నా... మంచి అన్నది పెంచుమన్న అంటూ గురజాడ ఇచ్చిన నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించడమే ఆయనకు ఇచ్చిన నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిరంలో సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు 161వ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహదాతలు డాక్టర్ జామి భీమశంకర్ తోపాటు అతిథి వి.జి.కె.మూర్తి, గాంధీ మందిర ప్రతినిధులు గురజాడ విగ్రహా నికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటికీ గురజాడ రచనల ప్రభావం సమాజంపై ఉందన్నారు. సనాతన సంప్రదాయాల పేరుతో స్త్రీజాతిని అణగదొక్కుతున్న రోజుల్లో మహి ళల హక్కుల కోసం తన రచనల ద్వారా నినదించిన ధీరుడు గురజాడ అని కొనియాడారు. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అంటూ ఎలుగెత్తి చాటిన గురజాడ చూపిన బాట భావితరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గురజాడ రచనలలో కన్యాశుల్కం, ముత్యాలసరాలు, పుత్తిడిబొమ్మ పూర్ణమ్మ, సాంఘిక దురా చారాలపై సమాజాన్ని జాగృతం చేసిన సంస్కర్త గురజాడ అన్నారు. గురజాడ గొప్పతనాన్ని అవధాన పండితుడు పైడి హరనాథరావు గేయం ద్వారా ఆలపించారు. ఈ కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు నటుకుల మోహన్, మెట్ట అనంతం భట్లు, నక్క శంకరరావు, గుత్తు చిన్నారావు, పొన్నాడ రవికుమార్, కొమ్మురమణ మూర్తి, గోపీ, తర్లాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో....

శ్రీకాకుళం: నగరంలోని ఎల్ ఐ సి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె శివశంకర్ గురజాడ చిత్రపటానికి పూల మాల వేసి అంజలి ఘటించి గురజాడ అప్పారావు గొప్ప సంఘసంస్కర్త అని సమాజంలో ఉన్న ఎన్నో దురాచారాలను తన రచనలు ద్వారా తెలియజేసి రూపుమాపడానికి ప్రయత్నం చేశారన్నారు. వ్యవహారిక భాషోద్యమంలో గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం చేశారన్నారు. గురజాడ రచించిన కన్యాశుల్కం ఎంతో ప్రాముఖ్యత పొందిందన్నారు. అలాంటి వ్యక్తి మన ప్రక్కన ఉన్న విజయనగరంవాసి అవ్వడం గర్వకారణం అన్నారు. నేటి యువత కూడా సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంది సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాస రావు,లైబ్రేరియన్ కమల్ కుమార్,విద్యార్థినిలు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే



మనుషులోయ్ అంటూ వెలుగెత్తిన చాటిన గురజాడ అప్పారావు 161వ జయంతిని గురువారం సంతబొమ్మాళి శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ, భవిత ఉపాధ్యాయులు భాస్కర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సహాయకులు బాబురావు, రీడర్స్ నారాయణ, సురేష్, ఉమామహేష్, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటి: స్త్రీల అభ్యున్నతి కోసం తన రచనలతో సమాజంలో పెను

మార్పులను తీసుకు వచ్చిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మల్లేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురజాడ అప్పారావు 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయుడు బెందాళం మల్లేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు పిబికే శర్మ గురజాడ అప్పారావు గురించి ఎన్నో విలువైన విషయాలు విద్యార్థులకు వివరించారు. కన్యాశుల్కం, పూర్ణమ్మ, దేశభక్తి గేయం రచనలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు

వాసుదేవరావు, వెంకటరావు, జానకి రావు, కృష్ణారావు, గిరిబాబు, పి ఎస్ ఈ నాయుడు, నాగరాజు, రాధిక, అరుణ కుమారి, జ్యోతి కుమారి, పద్మిని, జయకృష్ణపిడి జి ప్రకాష్, దీనారావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఉన్న గురజాడ అప్పారావు విగ్రహానికి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగరాజు పట్నాయక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

సోంపేట : ప్రముఖ తెలుగు కవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఈ మండలం బారువ గ్రామంలో గురజాడ చిత్రపటానికి గురజాడ అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తన రచనల ద్వారా సమాజ మార్పు కోసం ప్రయత్నించిన మహాకవి అని గురజాడను కీర్తించారు. కార్యక్రమంలో గొరకల రమణ, కోలయ్య, రవి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

డిఐపీఆర్ పీఆర్వోగా సత్యప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ వారి కార్యాలయంలో పీఆర్వోగా ఎస్వీ సత్యప్రసాద్ నియమితులయ్యారు. ఆ శాఖ ఈ.ఈ చెన్న కేశవ రావు, డీపీఆర్వో బాలమాన్ సింగ్ సమక్షంలో గురువారం ఉదయం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సత్యప్రసాద్ ప్రస్తుతం మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ వద్ద పీఆర్వోగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. ఆయన గతంలో వార్త దిన పత్రికకు 14 ఏళ్ల పాటు స్టాఫ్ రిపోర్టర్, బ్యూరో ఇన్చార్జిగా, విశాలాంధ్ర దినపత్రికకు బ్యూరో చీఫ్గా మూడేళ్ల పాటు పనిచేశారు. ఈయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉధృత పోరాటమే శరణ్యం

విశాలాంధ్ర-పొందూరు: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిలుపుదల చేయకుంటే పోరాట ఉధృతం తధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే లోకనాథం తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాటంలో భాగంగా చేపడుతున్న బైక్ యాత్ర పొందూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కోసం త్యాగాలకైనా వెనుకాడ భూమన్నారు. వీరి వెంట కార్యకర్తలు రక్తాన్నయినా చిందిస్తాం విశాఖ ఉక్కును కాపాడుకుంటాం అంటూ నినాదాలు చేపట్టారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి విచారణ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రాజపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి టి.టి.డీ.అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ జానకిరావు ఎంపీటీసీ కృష్ణారావు మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ రామచంద్రమూర్తి ఆలయానికి ఆనుకుని వున్న 3 ఎకరాల ఖాళీ స్థలంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం మరియు కళ్యాణమండపం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయమ్మ, ఎమ్.ఎల్.సి.నర్తు రామారావు సహాయంతో టి.టి.డి.చైర్మన్ వై.వి.సుబ్బారావు ను విశాఖపట్నంలో ఎమ్.పి.టి.సి.సనపల క్రిష్ణా రావు, సనపల ఈశ్వరరావు గ్రామస్తులు కలవడం జరిగిందని అన్నారు.అందుకు అనుగుణంగా సానుకూలంగా స్పందించి విచారణ నిమిత్తం శ్రీకాకుళం టి.టి.డి.ఈ.ఓ.లలిత కుమారి, సహచరలు ప్రసాద్ రావు వచ్చి విచారణ జరిపి సంతృప్తి చెందారని తెలిపారు. ఆలయ నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనపల జానికి రావు, ఎమ్.పి.టి.సి. సభ్యులు సనపల క్రిష్ణా రావు, సత్యనారాయణ పాడి, బత్తిన హేమాచలం, సనపల ఈశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

సొంత ఇల్లు కల్పించే దిశగా చర్యలు

టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దువ్వాడ వాణి

విశాలాంధ్ర-టెక్కలి: ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించాలని దేయంతో వై ఎస్ ఆర్ సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ దువ్వాడ వాణి తన కార్యాలయంలో నియోజక వర్గంలోని నాలుగు మండలాల తహశీల్దారులు, ఏఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ లతో గురువారం నియోజకవర్గంలో గల హౌసింగ్ యొక్క పలు సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు కావలసిన ప్రతీ ఒక్కరికీ ఇల్లు మంజూరు కొరకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, మరికొద్ది రోజుల్లో మండల స్థాయి హౌసింగ్ గ్రీవెన్స్ నిర్వహించి త్వరగతిన హౌసింగ్ సమస్యలు పరిష్కరిస్తామని ప్రతి పేదవాడికి ఇల్లు అందే విధంగా ప్రతి ఒక సిబ్బంది కృషి చేయాలని రేపు మనం ప్రజల్లోకి వెళ్తే నాకు ఇల్లు రాలేదు అనే మాట అర్హత కలిగిన వారి నుండి ఉండకూడదని ప్రతి ఒక్క అధికారి దీని పైన దృష్టి సారించాలని త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు.

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పండి

- జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి

- రాష్ట్ర సీనియర్స్ బాస్కెట్‌బాల్ పోటీలకై జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: క్రీడాకారులు గెలుపోటములు పక్కనపెట్టి క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణతో మెలగాలని శ్రీకాకుళం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. జిల్లా సీనియర్స్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ బాల్ జట్ల ఎంపిక పోటీలు గురువారం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మైదానం వేదికగా జరిగాయి. ఎంపికలను ప్రారంభిన ఎమ్మెస్సార్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా క్రీడల ఖిల్లాగా పేరుగాంచిన విషయాన్ని క్రీడాకారులకు వివరిస్తూనే బాస్కెట్‌బాల్ కు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. సంఘ నాయకులు, సీనియర్ క్రీడాకారుల సహకారంతో సక్సెస్ చేస్తామన్నారు. 29 నుంచి మార్టేరులో రాష్ట్ర స్థాయి పోటీలు... ఇదిలా ఉండగా ఏపీ రాష్ట్ర స్థాయి సీనియర్స్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు మార్టేరు వేదికగా ఈనెల 29 నుంచి జరగనున్నాయని జిల్లా బాస్కెట్‌బాల్ బాల్ చైర్మన్ ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే శ్రీకాకుళం జిల్లా జట్టు ఎంపికలను ఇక్కడ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎంపికైన జిల్లా ప్రాబబుల్స్ క్రీడాకారులకు శిక్షణా శిబిరాలను నిర్వహించి త్వరలో జాబితాను త్వరలో వెల్లడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఏ బాస్కెట్‌బాల్ కోచ్ జి. అర్జున్ రావురెడ్డి, బాస్కెట్‌బాల్ సంఘ ప్రతినిధులు రాజు, హమీద్, లవకుమార్, ప్రవీణ్, యు.రవి, కొర్లయ్య, మురళి, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాబును వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర - పోలాకి /జలుమూరు: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్-రిమాండ్‌ను ఖండిస్తూ నరసన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి దీక్షా శిబిరం వద్ద శుక్రవారం రైతు విభాగం నాయకులు సోదరులుకు సంఘీభావం తెలిపారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు, మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు చిత్రపటాలకు పూలమాలు వేశి నివాళులర్పించి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు ఖండిస్తున్నామన్నారు. తక్షణమే బాబు ని విడుదల చేయాలని నినాదంతో దీక్ష శిబిరంలో మాజీ శాసన సభ్యులు -ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి ,నియోజకవర్గ ముఖ్య నాయకులు, రైతు సంఘం నాయకులు నినాదాలు చేశారు.

అయోడిన్ ఉప్పునే వాడాలి : ఎన్ఐడిడిసిపి, జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : అయోడిన్ ఉప్పునే వాడాలని ఎన్ఐడిడిసిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాల పురంలో జాతీయ అయోడిన్ లోపం రుగ్మత నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కకలిగించే కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనమునకు ఉపయోగిస్తున్న ఉప్పును పరీక్షలు జరిపి సంతృప్తిని వ్యక్తం చేశారు. తరువాత విద్యార్థులతో సమావేశమై మన ఆహారములో అయోడిన్ ప్రాముఖ్యతను వివరిస్తూ రోజుకు 6సంల పిల్లలకు 90 మిల్లీ గ్రాములు, 6-12 సంల పిల్లలకు 120 మిల్లీ గ్రాములు, 12సంలు పైబడిన వారికి 150 మిల్లీ గ్రాముల అయోడిన్ ఆహారములో తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆహారములో అయోడిన్ లోపిస్తే గాయిటర్, బుద్ధిమాంద్యము వంటి వ్యాధులకు గురిఅవుతారని తెలిపారు. మనం నిత్యజీవితంలో అయోడైజుడు ఉప్పును ఉపయోగించినట్లయిన ఆరోగ్యవంతమైన సమాజము ఏర్పడుతుందని ఉద్బోధించారు. ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య ప్రసంగిస్తూ ప్రభుత్వం అయోడిన్ లోపమును గుర్తించి అయోడిన్ డెఫిసిఎన్సీ డిజార్డర్ డే, అక్టోబర్ 21న జరుపుతుందని విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న విషయాలను మీ తల్లితండ్రులకు తెలియచేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మాధవి, జ్యోతి, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, క్రిష్ణవేణి, సి ఆర్పీ గిరి, రోజా, దయాసాగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

- ముఖ్యమంత్రి హామీ అములుకు నిర్లక్ష్యం
- కనీస వేతనం అములు కాక ఇబ్బందుల్లో కార్మికులు
- అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ నిర్ణాయానికి ఆశతో ఎదురు చూపులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మున్సిపాల్టీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21 నుండి 27 వరకూ నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి.అనుబంధం) పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం ఉదయం నుండి శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యారు. కార్మికులకు అండగా ఉంటాం, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేసి కనీస వేతనం ఇచ్చి ఆదుకుంటామని పాద యాత్రలో ప్రతిపక్ష నేతగా ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలుచేయుటలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కనీస వేతనం అందక,సమాన పనికి సమాన వేతనం అమలు చేయనందున అర్ధాకలితో మున్సిపల్ కార్మికుల కుటుంబాలు జీవిస్తున్న దయనీయ పరిస్థితిని తెలిసిందే.అందరికీ ఆరోగ్యం అందించుటకు రేయంబవళ్ళు వెట్టి చాకిరీ చేస్తున్న తమ బతుకుల్లో వెలుగులు లేవని కార్మికులు గోడు వెళ్లబోస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా, మారని తమ బ్రతుకుల గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పని చేసిన చోట కనీస సౌకర్యాలు లేక,నిరంతరం వీధుల్లోనూ, కాలువలు లోనూ మురికిని తొలగిస్తూ సమాజానికి ఆనందాన్ని అందించే తమ బ్రతుకుల్లో మాత్రం ఆకలి,అనారోగ్యం కొట్టుమిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున వారం రోజుల పాటు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ విధులు నిర్వహిస్తామని కార్మికులు తెలిపారు. అలాగే నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ఈ నెల 22వ తేదీన ధర్నా,24వ తేదీన మానవహారం నిర్వహించనున్నారు. 25వ తేదీన జిల్లా కలక్టరు కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా చేపడతామని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు కొమర భాస్కర రావు, ముఖ్య సలహాదారు చిక్కాల గోవింద రావు, ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు పర్యవేక్షణలో జిల్లా అధ్యక్షులు మాడుగుల రాఘువ,ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పల రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆర్.గణేష్, ఏ.పెద్ద మణి, వైస్ ప్రెసిడెంట్ అరుగుల రాంబాబు, కార్యదర్శి అరుగుల రమణ, కోశాధికారి అర్జి పోలావతి, కళ్యాణి రామచంద్ర రావు తదితరులు నాయకత్వం వహిస్తున్నారు.

జగనన్నకాలనీకి జ్వరం

- డ్రైనేజీలేక రోడ్డుపైనే వాడుక నీరు
- కాలనీకి అనుకొని ఉన్న చెత్త సంపదకేంద్రం
- జ్వరాలతో బాదపడుతున్న కాలనీ వాసులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధి ప్రకాషనగర్ కాలనీ పక్కన ఉన్న కొండ దగ్గర ప్రభుత్వం కేటాయించిన జగనన్న కాలనీలో నివాసముంటున్న ప్రజలు మౌళిక సదుపాయాలు కల్పించకపోవడం, కాలనీకి అనుకొని చెత్తసంపదకేంద్రం ఉండటంతో దాని ద్వారా తీవ్రంగా దుర్వసన రావడం, ఈగలు, దోమలు ఎక్కువగా ఉండి తమకు కాటువేయడంతో జ్వరాల బారినపడి ఆసుపత్రిపాలు అవుతున్నామని కాలనీవాసులు అవేదన వ్యక్తంచేశారు. మేజరు పంచాయతీ పరిదిలో గల కోటబొమ్మాళి, బంజీరుపేట, మంచాలపేట, సీతన్నపేట, ఉప్పరపేట గ్రామాలలో నివాసముంటున్న ఇళ్ళు, ఇంటిస్థలంలేని లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశనగర్ కాలనీ పక్కన ఉన్న కొండ వద్ద సుమారు 190మంది లబ్ధిదారులకు ఇళ్ళుపట్టాలు మంజూరు చేసింది. దీంతో అద్దెల్లుఉన్న లబ్ధిదారులు అప్పొచప్పొచేసి సుమారు 140మంది నిర్మాణాలు చేశారు. అయితే జగనన్నకాలనీకి ఎలాంటి మౌళిక సదుపాయాలు అధికారులు కల్పించకపోవడంతో కొంతమంది ఇళ్లల్లోకి రాలేదు. మరికొంతమంది మాత్రం అద్దెలు కట్టుకొనేబదులు కష్టమోనష్టమోయని ఈ ఇళ్లలో ఉండటం మంచిదని ఇక్కడే నివాసముంటున్నారు. అయితే కాలనీకి అనుకొని చెత్తసంపద కేంద్రం ఉండటంతో రోజు పంచాయతీ ప్రజలు మొత్తం వాడిన తడి, పొడి చెత్తను తీసుకువచ్చి ఇందులో వేయటంతో వీటి ద్వారా దుర్గంధపువాసన, వీపరీతమైన ఈగలు, దోమలు ఉన్నాయని, ఇక్కడ నివాసముండలేక పోతున్నాయని వాలనీ వాసులు పేర్కొన్నారు. అలాగే కాలనీలో డ్రైనేజీలు లేక కాలనీవాసులు వాడిన నీరు మొత్తం బయటకు వెళ్ళేందుకు దారిలేక మట్టిరోడ్డుపైనే నిల్వ ఉండడంతో నరకయాతన పడుతున్నామని, అప్పుచేసి ఇళ్ళను నిర్మించుకున్న సుఖంలేకుండా పోయిందని వారు అవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామానికి దూరంగా ఉండడంతో చీకటి పడిన తరువాత జగనన్నకాలనీకి వెళ్ళాలంటే వీధిలైట్లులేక నానా అవస్థలు పడుతున్నామన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కాలనీకి అనుకొని ఉన్న చెత్తసంపద కేంద్రాన్ని అక్కడ నుంచి వేరే చోటకు మార్చాలని, వీధుల్లో డ్రైనేజీలు నిర్మించాలని, వీధిలైట్లు వేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

విద్యార్ధులకు ఇంగ్లీష్ ఎంత అవసరమో హిందీకూడా అంతే అవసరం

- జిల్లా జాయింట్ కలెక్టర్ రాఘువేంద్రమిత్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: విద్యార్ధులకు ఇంగ్లీష్ ఎంత అవసరమో హిందీకూడా అంతే అసరమని ఈ రెండు భాషాలు నేర్చుకున్నవారు దేశంలో ఎక్కడకైన వెళ్ళి జాబ్‌లు చేయవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ రాఘవేంద్ర మిత్ అన్నారు. ఆయన గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన హిందీదివాహ్ ముగింపు ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్ధులు నిర్వహించిన హిందీ ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. అలాగే వివిధ పాఠశాలకు చెందిన విద్యార్ధిని విద్యార్ధులు పలు రకాల హిందీ జానపద గీతాలుపై నృత్యం చేశారు. అయితే ఈ కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ పాఠశాలలనుంచి తీసుకువచ్చి న విద్యార్ధులు కూర్చోటానికి సరైన ఏర్పాట్లు సంబందిత నిర్వాహకులు చేయకపోవడంతో బురదగా ఉన్న పాఠశాల ప్రాంగణంలో కూర్చోపెట్టారని దీంతో వారి బట్టలు మొత్తం బురద అయ్యాయని, ముఖ్యంగా ఆడ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వారి తల్లిదండ్రులు వాపోయారు. అలాగే వివిధ పాఠశాలనుంచి వచ్చిన హిందీ, తదితర ఉపాధ్యాయులకు సైతం కూర్చోటానికి కుర్చీలు లేకపోవటంతో సమావేశం అయినంతవరకు సుమారు మూడు గంటల సమయం నిల్చోవలసి వచ్చిందని ఉపాధ్యాయులు గుసగుసలాడారు. ముఖ్యంగా పెద్ద పెద్దకార్యక్రమం నిర్వహించి, అన్ని పార్టీ నాయకులకు పిలిచి మండల అద్యక్షులకు పిలవకపోవడంతో విద్యాశాఖపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె. ఫణీంద్రకుమార్, స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు బోయిన నాగేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల విద్యాశాఖాధికారులు ఎస్.అప్పలరాజు, ఎల్.వి. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

- టెక్కలి నియోజకవర్గ మండల పార్టీ నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యంత్రి నారాచంద్రబాబు నాయుడు పై సిబిఐ పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని టెక్కలి నియోజకవర్గ టీడీపీ మండల పార్టీ నాయకులు బోయిన రమేష్, బగాది శేషగిరిలు అన్నారు. వీరు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం అవరణలో నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీనాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సామూహిక నిరాహారదీక్షలో పోస్టు కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అది చూసి ఓర్వలేక ప్రభుత్వం ఇలాంటి అనైతిక విధానాలకు పాల్పడుతుందని అసలు మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా అనే ఆలోచనలో చాలా మంది ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నుంచి ఎంతోమంది నాయకులను రాత్రి సమయాల్లో అరెస్టులు చేసి పైశాచిక ఆనందం పొందుతూ కార్యకర్తలను రోడ్ల మీదకు రాకుండా నిరోధిస్తున్న పరిస్థితిని మనం చూస్తూనే ఉన్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన అధినేతను ఎలాంటి ఆధారాలు లేకుండా, చట్టానికి వ్యతిరేకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టుకు పాల్పడ్డారని, ఇలాంటి వాటికి పార్టీ నాయకులుకానీ, శ్రేణులు కాని ఎవరూ భయపడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు మండల పరిషత్ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాలుర్పించి రాజ్యాంగ విరుద్ధంగా తమ నాయకుడు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని, వెంటనే విడుదల చేయాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల టీడీపీ నాయకులు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, కర్రి అప్పారావు, తర్ర రామక్రిష్ణ, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, నియోజకవర్గ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నిరంకుశత్వాన్ని ఎదిరించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా పాలక పక్ష ప్రభుత్వ వ్యహరిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసన చేపట్టిన దీక్షలు తొమ్మిదవ రోజు కొనసాగింది. మండల పార్టీ నాయకులు దీక్షలో కూర్చిని తమ నిరసన తెలిపారు. వారికి ఇతర కేడర్ మద్దతుగా నిలిచారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అరాచక పాలనకు అంతమొందించే రోజులు దగ్గర పడ్డాయని, అభివృద్ధి పేరుతో దోచుకుంటున్నారని, ప్రజలను ప్రాంతాలు కులాలు మతాలవారీగా విభజించి పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని, ప్రశాంత వాతావరణం ఉండే పల్లెల్లో సైతం ముఠాలను రెచ్చగొట్టి అధికార దుర్వినియోగంతో అణచివేతలకు పాల్పడుతున్నారని, ఎటువంటి ఆధారాలు లేని కేసులతో తమ నాయకున్ని కక్ష సాధింపు కోసం జైలు పాలు చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. తమ నాయకుడు బయటకు వచ్చేంత వరకూ తమ దీక్షలు కొనసాగుతాయని అన్నారు. సాడి సహదేవ్, సాదరజ, లోపింటి పద్మనాభం, దున్న లోకనాథం, పాతిర్ల చంద్ర శేఖర్, దక్కత కామేష్ తదితరుల దీక్షకు బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, బత్తిన క్రిష్ణయ్య, పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, సంతోష్, కొరాయి ధర్మ, పెదిని బాబ్జి తదితరులు సంఘీభావం తెలిపి తోడుగా నిలిచారు.

పారిశుధ్యాన్ని పాటించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇళ్ళలో చెత్తలను రోడ్లపై వేయకూడదని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పొరిడా అన్నారు. సురంగి రాజా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0ను నిర్వహించి పాఠశాల విధ్యార్థులకు స్వచ్ఛ్ భారత్, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 యూత్ వర్సర్ గార్బేజ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విధ్యార్థి తమ ఇంటి చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ప్రతి రోజూ విధిగా అందించే అలవాటు చేసుకోవాలని కోరారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో తల్లిదండ్రులకు తోడుగా నిలిచి, అవసరమైన పక్షంలో వారిలై చైతన్యం కల్గించాలని అన్నారు బహిరంగ మలమూత్ర విసర్జన, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 యూత్ వర్సర్ గార్బేజ్ మరియు స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్ లపై విధ్యార్థులకు వార్డు శానిటరీ కార్యదర్శులు, పర్యావరణ కార్యదర్శులు అవగాహన కల్పించారు.

50వ వసంతానికి చేరిన యుటిఎఫ్

యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గిరిధర్

విశాలాంధ్ర-పలాస: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 50వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అన్నారు. గురువారం పలాసలో యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ 50వ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని, ఇందులో భాగంగా ప్రచార జాతా ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు జరుగుతుందని, అక్టోబరు 1న రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతాలు విజయవాడకు చేరుతాయని, అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజచౌదరి, రవీంద్రరెడ్డి, జిల్లా నాయకులు బొడ్డేపల్లి మోహనరావు, పొందూరు అప్పారావు, ఎస్.కిశోర్‌కుమార్, బల్ల చిట్టిబాబు, ఎల్.వి.చలం, కె.రమేష్, కోదండరావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి, కోరాడ వైకుంఠరావు, లండ బాబూరావు, శారద ధనలక్ష్మి, కుప్పిలి కామేశ్వరరావు, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవిలుపాల్గొన్నారు.

మందస: ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు నిర్వహిస్తున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ ప్రచార జాతను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ అన్నారు. ఇచ్ఛాపురం నుంచి నిర్వహించిన జాత కార్యక్రమం గురువారం హరిపురంనకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయ సాధనకు వెంకటస్వామి, రామిరెడ్డి వంటి త్యాగధనుల సారధ్యంలో నిర్మించిన ఉద్యమం సంఘం యుటిఎఫ్ అని, ఈ సంఘం 49 సంవత్సరాలు అనేక ఉద్యమాలు చేపట్టి సమస్యలు పరిష్కరించిందన్నారు. కార్యక్రమంలో లక్ష్మీరాజా, చౌదరి రవీంద్ర, రెడ్డి మోహనరావు, బొడ్డేపల్లి మోహనరావు, గొంటి గిరిధర్, ఎం.వాగ్దేవి, పి.అప్పారావు, ఎస్.కిశోర్‌లు పాల్గొన్నారు.

మహా మనిషి మజ్జి తులసీదాస్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: వ్యవస్థ విజయాలకు సమిష్టి కృషి ప్రధాన కారణమని చెప్పిన మహా మనిషి మజ్జి తులసి దాస్ అని గురజాడ విద్యా సంస్థల అధినేత జి.వి. స్వామినాయుడు అన్నారు. గురజాడ ప్రాంగణంలో నిర్వహించిన మజ్జి తులసి దాస్ వర్ధంతి సందర్భంగా తులసీదాస్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ మజ్జి తులసీదాసు శ్రీకాకుళం జిల్లా పాత్రపురం-సోంపేట మండల వాస్తవ్యులని, జిల్లా ప్రముఖల్లో ఒకరైన మజ్జి తులసీదాస్ సేవలు విద్యా సంస్థలకు చిరస్మరనీయమని కొనియాడారు.. సమస్త ఏర్పాటు, ఎదుగుదలకు సమిష్టి కృషి ఎంతగానో అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ అంబటి. రంగారావు, లీగల్ ఎడ్వైజర్ శిష్టు రమేష్, ప్రముఖ వ్యాపార వేత్త జయరాం, విద్య సంస్థల ప్రిన్సిపాల్ డా. పూలఖండం. శ్రీనివాస రావు, జగదీశ్, మురళి కృష్ణ, విజయలక్ష్మి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మందస: వర్గ రాజకీయ దృక్పదంతో ప్రజల కోసం పని చేసి అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేసిన దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు మజ్జి తులసీదాస్ ఆశయ సాధన కోసం ఆయన బాటలో పయనించాలని మజ్జి తులసీదాస్ స్మారక ట్రస్టు అధ్యక్షులు, మజ్జి తులసీదాస్ కుమారుడు మజ్జి త్రినాద్‌బాబు కోరారు. మందసలో మజ్జి తులసీదాస్ 29వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోను, పూర్వపు సోంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారన్నారు. మజ్జి తులసీదాస సమాజ అభివృద్ధికి చేసిన సేవలు మరవ లేనివని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొర్ల హేమారావు చౌదరి, కొర్ల నాగేశ్వరరావు, కంచిలి ఎఎంసి చైర్మన్ బి.మోహనరావు, మజ్జి తులసీదాస్ అభిమానులు ఎం.బాబూరావు, ఎస్.శ్యామసుందరరావు, యు.రాజారావు, బి.శ్యామసుందరరావు, ఎస్.షన్ముఖరావు, టి.శ్రీహరి, పి.పట్టాభిరామరావు, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల మజ్జి అభిమానులు పాల్గొన్నారు.

30లోగా ఇక్రాప్ చేయాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : ఈనెల 30వ తేదీలోగా ఇ క్రాప్ శతశాతం పూర్తి చేయాలని పలాస వ్యవసాయ ఎ.ఓ కె.పోలారావు వ్యవసాయ శాఖ అసిస్టెంట్లకు ఆదేశించారు. గురువారం మంలంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 9737 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా ఇప్పటి వరకు సుమారు 7600 ఎకరాల ఇక్రాప్, ఇకెవైసీ చేయడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటలకు సంబంధించి 3207 ఎకరాల్లో 2803 ఎకరాల్లో పంట నమోదు చేయడం జరిగిందన్నారు. సోషల్ ఆడిట్ సచివాలయాల్లో అక్టోబరు 5 నుంచి 10వ తేదీ వరకు జరుగుతుందని, ఫిర్యాదులుంటే 11 నుంచి 14వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇక్రాప్, ఇకెవైసీ చేయడం ద్వారా రైతులు పండించిన పంటకు ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్ట పరిహారం అందుతుందని, సున్నా వడ్డీ రుణాలు పొందవచ్చన్నారు. ప్రతి రైతు అగ్రికల్చరల్ అసిస్టెంట్, వ్యవసాయ శాఖ అధికారులతో ఇక్రాప్, ఇకెవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎఈవోలు పాపారావు, శారతలు పాల్గొన్నారు.

శ్రేయామిశ్రాకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-పాతపట్నం: జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయ మిశ్రాకు విశాఖపట్నంలో బుధవారం రాత్రి జరిగిన నృత్య ప్రదర్శనలో పలువురు అభినందించారు. మద్రిపాలెం వుడా లేఅవుట్ వరసిద్ధి వినాయక ఆలయంలో బుధవారం నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలోఆమె ప్లేటుపై ప్రదర్శించిన కూచిపూడి నృత్యానికి పలువురు అతిథులు ప్రశంసల వర్షం కురిపించారు. ఆమెకు ఒక షీల్డ్ ని కూడా బహుకరించారు. అనంతరం జాతీయ అవార్డు పొందిన శ్రేయ ను వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ చైర్మన్ మురళి పట్నాయక్ దంపతులు, నాట్యచార్యులు అర్చన ఉషశ్రీ, అధ్యక్ష కార్యదర్శులు చిరు సత్కారం చేశారు.

నారీ భేరి విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పలాస: డిల్లీలో జరగనున్న నారీ భేరి కార్యక్రమం జయప్రదం చేయాలని ఐద్వా నాయకులు ఎన్.ఢిల్లేశ్వరి, జె.భాగ్యలక్ష్మీలు కోరారు. గురువారం పలాస కాశీబుగ్గలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని, మహిళలను రక్షించడంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. మహిళల భద్రత కోసం పటిష్ట చర్యలు కోసం మహిళాలోకం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రమణమ్మ, పద్మ, శాంతి, భారతి, లతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం వడ్డివాడ, అంట్లువరం గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకున్నారు. వడ్డివాడ లో క్విజ్ కాంపిటీషన్ లో కన్సోలేషన్ బాహుమతి గా 2000 రూపాయలు, అంట్లువరం లో 1500 రూపాయలు నగదు బహుమతులు కైవసం చేసుకున్నారని ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు తెలిపారు. విద్యార్థులు విజయం సాధించి నందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా అభయ గణపతి 12వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: శివసాగర్ బీచ్ సమీపంలో గల శ్రీనీలకంఠేశ్వర ఆలయ ప్రాంగణంలో ఉన్న అభయ గణపతి ఆలయం 12వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మద్దు నాగేశ్వరరావు మాట్లాడుతూ అభయ గణపతి ఆలయం నిర్మించి సుమారు 12 సంవత్సరాలైందని, ఈ సందర్భంగా దేవాలయ కోసం నిరంతరం సేవలు అందించి దాతలు బత్తిని తరిణయ్య, తామాడ అప్పలస్వామి, తామాడ సరస్వతమ్మ,

అన్నదానం

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గకు చెందిన మార్పు తేజేశ్వరి, భార్గవ్ దంపతులకు జన్మించిన త్రిషిక శ్రీ నామకరణం సందర్భంగా గురువారం స్థానిక రామమందిరం ఆవరణలో 200 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పైల భ్రమరాంబ పాల్గొన్నారు. అలాగే డిగ్రీ కళాశాల రోడ్డులో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 2వేల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

తక్షణ సాయం రూ. 10వేలు అందజేత

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మేజరు పంచాయతీ పరిధి బంజీరుపేట గ్రామానికి చెందిన శిమ్మ గోవిందరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో వైఎస్సార్ భీమా పథకం ద్వారా రూ. 10వేలును సర్పంచ్ కాళ్ళ సంజీవరావు తక్షణ సహాయం కింద వారి కుటుంబానికి అందజేశారు. అనంతరం సర్పంచ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరుపున అందాల్సిన వాటిని తొలితగతిన అందేవిధంగా చర్యలు తీసుకుంటా నని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తెలుగు అప్పన్న, పల్ల తవిటిరాజు, వెల్ఫేర్ మాధవి, బొంతల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ బిల్లు మోక్షం పట్ల హర్షం

విశాలాంధ్ర-సోంపేట : మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటు లో ఆమోదించబడిన బిల్లు పట్ల మాజీ ఎంపీపీ, రాష్ట్ర శ్రీశయన కార్పోరేషన్ డైరెక్టర్ మంగి ధనలక్ష్మి ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎన్నో దశాబ్దాలుగా మహిళ రిజర్వేషన్ బిల్లు కోసం ఎన్నో పోరాటాలు, ఆందోళనలు జరిగాయని ఆమె గుర్తు చేశారు. గతంలో తాను కూడా ఇటువంటి పోరాటాల్లో పాల్గొన్నానని అన్నారు. మహిళలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తామంటూ ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వాలు ప్రకటనలు చేయడమే తప్పా ఆచరణలో చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లకు ఇటువంటి బిల్లు ఆమోదం పొందడం ఎంతో గర్వనీయమని అన్నారు.

శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాలలో దూరవిద్య

విశాలాంధ్ర-హిరమండలం: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రాన్ని హిరమండలం పెద్ద కోరాడ లోని శ్రీ రామేశ్వరీ డిగ్రీ కళాశాలకు మంజూరు చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ రెడ్డి గోపాలరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ధ్రువీకరణ పత్రాన్ని ఏ.ఎన్.యూ దూర విద్య విభాగం సంచాలకులు నుంచి అందినట్లు ఆయన చెప్పారు.బిఎ, బికాం, బీబీఏ, ఎంఏ ఎంకాం, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ ఐఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. దీనిలో చేరే విద్యార్థులు ఈనెల 30 లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. 9441178791, 9010131698 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

కొనసాగుతున్న నిరసన దీక్ష

విశాలాంధ్ర -ఆమదాలవలస: ఆమదాలవలసలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. టిడిపి నాయకులను ప్రజలను అక్రమ నిర్బంధాలు ఎంత నిర్బంధిస్తే ప్రజల నుంచి అంత మద్దతు తెలుగు దేశానికి లభిస్తుంది. చంద్ర బాబును అరెస్టు చేసి తెలుగుదేశం కార్య కర్తలను గృహ నిర్బంధం చేసినప్పటికీ ప్రజల నుంచి స్వచ్ఛంద మద్దతు లభిస్తుందని దీనికి రోజు రోజు పెరుగుతున్న ప్రజా స్పందన ఉదాహర ణని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. తెలుగు యువత టిఎన్టియుసి ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. మేము సైతం బాబు అంటే అంటూ ప్రజలే స్వచ్ఛందంగా ర్యాలీలు దీక్షలు, ధర్నాలు చేస్తుండడం చంద్రబాబు పాలనాదక్షతకు నిదర్శనమని అన్నారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఏనాడు చిన్న తప్పు కూడా చేసి ఎరుగరని వివరించారు. దేశ రాజకీయ చరిత్రలోనే ఒక గొప్ప దార్శనికుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించారు. ఇటువంటి ప్రభుత్వ నిర్ణయా లు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు ఒంటివని తెలిపారు. ఆముదాలవలసలోని నిరసన దీక్ష శిబిరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రజా దరణ చూస్తుంటే వైసీపీ శ్రేణులు వెన్నులో వణుకు పుదుతుందని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పనితీరుపై నిప్పు లు చెరిగారు. జగన్మోహన్ రెడ్డి అక్రమ ఆస్తు లు చిట్టాను క్షేత్రస్థాయిలో వివరిస్తామని జిల్లా కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్ వివరించారు. రానున్నది తెలుగుదేశం పార్టీ యేనని అందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ముందుగా టిడిపి కార్యాలయం నుంచి దీక్షా శిబిరం వరకు పార్టీ శ్రేణులు ర్యాలీగా వచ్చి దీక్షా శిబిరంలో నిరసన కొనసాగించారు. మహిళా నాయకురాలు కూన ప్రమీల, శ్రీదేవి మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు, తమ్మి నేని చంద్రశేఖర్, సంపద రావు మురళీ ధర్ రావు లంక జగన్నాథం నాయుడు, బలగ శంకర్ భాస్కర్, గుర్రాల సుమంత్, ఆముదా లవలస పట్టణ మండల నాయకులు వివిధ సంస్థగత కమిటీల ప్రతినిధులు ఈ నిరసన దీక్షలలో పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర ఆలయ పునఃనిర్మాణానికి వినతి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బొరివంక గ్రామంలో శ్రీ రామలింగేశ్వర ఆలయ పునః నిర్మాణం పనులు చేపట్టాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణను ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా జోనల్ ఇంచార్జ్ బెందాళం పద్మావతి వినతి పత్రం అందజేశారు. ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయంలో తన చాంబర్ లో కలిసి వినతి అందజేశారు.శ్రీ రామలింగేశ్వర ఆలయ పున పునః నిర్మాణం కొరకు ప్రభుత్వం నుంచి మ్యాచింగ్ గ్రాంట్ 50 లక్షల రూపాయలు విడుదల చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ ను కోరారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి 40 లక్షల రూపాయలు మ్యాచింగ్ గ్రాంట్ కింద సిజిఎఫ్ నిధుల నుండి విడుదల చేస్తానని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.స్థానిక నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ , గ్రామ సర్పంచ్ బెందాళం రాంప్రసాద్, ఎంపీటీసీ దుద్ది సతీష్ , గ్రామస్తుల కోరిక మేరకు తాను ఉప ముఖ్యమంత్రిని కలిశానని దానికి ఆయన సానుకూలంగా స్పందించడం శుభ పరిణామం అని పద్మావతి తెలిపారు.

పాతపట్నం ఎమ్మార్వో కార్యాలయంలో 23న జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-పాతపట్నం: మండల కేంద్రంలో రేపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమంలో భాగంగా రేపు శుక్రవారం పాతపట్నం తహసీల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పాతపట్నం తహసీల్దార్ కె.రవిచంద్ర మీడియాకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం, నవీన్, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు భాగస్వామ్యం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను రిజిస్ట్రేషన్ చేయడం, సమోదైన అర్జీలను అదే రోజు జెకెసి పోర్టల్ నందు ఆయా రెవిన్యూ డివిజనల్ అధికారులు సమోదు చేసి పర్యవేక్షించడం, అడిట్ మరియు ఫిర్యాదు దారుని స్పందన, ఫిర్యాదుల పునః పరిశీలన, సంతృప్తి స్థాయి పెంచడం వంటివి జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ కె. రవిచంద్ర తెలిపారు.

అలరించిన కోలాట ప్రదర్శన

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో రోటరీక్లబ్ భవనంలో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా బుధవారం రాత్రి నిర్వహించిన మహిళల కోలాట ప్రదర్శన, చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సోంపేటకు చెందిన నటరాజ నాట్య కళామండలి ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. సుమారు మూడు గంటల పాటు జరిగిన ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. ప్రదర్శనలను మెచ్చి రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దుద్ది శ్రీనివాసరావు, పి.వి.కృష్ణారావులు కళాకారులను ఘనంగా సన్మానించారు. అలాగే గురువారం ఉదయం భజన కార్యక్రమం నిర్వహించి వినాయక మండపం వద్ద ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీస్థాయిలో అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. వినాయక విగ్రహాన్ని మేళతాళాలతో ఊరేగిస్తూ బారువ వద్ద బీల ప్రాంతంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు, సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎండీయు వాహనంలో అంగటి సరుకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం జర్జంగి పంచాయతీకి చెందిన ఉచిత రేషన్ పంపిణీ వాహనంలో వ్యక్తిగత అండగి సరుకులు రవాణ చేసేందుకు సంబంధిత ఎండీయు వాహన నిర్వాహకుడు బొడ్డేపల్లి వెంకటరావు కొత్తపేటలో ఒక సూపర్ మార్కెట్ వద్ద సామానులు కొనుగోలు చేసి వాహనం ఎక్కిస్తున్నాడు. అయితే సమాచారం తెలుసుకున్న సీఎస్‌డీటీ కె. రాము హుటాహుటీనా అక్కడకు చేరుకొని వెంకటరావును మందలించి సామానులను వాహనం నుంచి బయటకు దింపించారు. ప్రభుత్వ వాహనాన్ని వ్యక్తిగత అవసరాలకు ఎందుకు వినియోగిస్తున్నారని డీటీ రాము మందలించగా గ్రామంలో వినాయక నవరాత్రులలో భాగంగా అన్నదానం కోసం సామానులు కొనుగోలు చేసి తీసుకువెలు తున్నానని వెంకటరావు సమాధానం ఇవ్వటంతో అందుకు వేరే ప్రైవేటు వాహనాన్ని అద్దెకు తీసుకోవాలని, అవసరమైతే నేను అద్దె చెల్లిస్తానని ఎండీయు వాహనాన్ని వెనుకకు పంపించారు.

సేవే పరమావధిగా లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి ఏర్పాటు

- డిస్ట్రిక్ గవర్నర్ గోపాలరావు
- ఘనంగా నూతన కార్యవర్గం ఏర్పాటు
- అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన కరణం శోభారాణి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: సేవే పరమావధిగా లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇదే నిజమైన లైనిజమని డిస్ట్రిక్ గవర్నర్ ఎ గోపాలరావు అన్నారు. నగరంలోని అరసవల్లి రోడ్డులో ఉన్న సన్‌రైజ్ హెూటల్‌లో బుధవారం సాయంత్రం లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి నూతన క్లబ్ చార్టర్ అండ్ సంస్థాపన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపాలరావు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌లో చేరే సభ్యులు నిజాయితీ, నిబద్ధతతో పని చేయాల్సి ఉంటుందన్నారు. 106 సంవత్సరాల క్రితం ఏర్పడిన లయన్స్‌క్లబ్ ప్రస్తుతం 214 దేశాల్లో 14లక్షల 50 వేల మంది సభ్యులతో ప్రపంచంలోనే గొప్ప ఎన్‌జీవో సంస్థగా కొనియాడబడుతోందన్నారు. మాజీ గవర్నర్ ఎం. ఉషారాజు మాట్లాడుతూ లయనిజంలోకి వారంతట వారు జాయిన్ అవ్వరని, ఎవరో ఒకరు ఆహ్వానించడం వల్లే చేరుతారని అన్నారు. ఇది మంచి క్లబ్ అని ఎందరో ప్రముఖ వ్యక్తులతో కూడుకున్నదని దీని సేవలు విస్తృతం చేయాలని కోరారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎస్.ఎస్.వి ప్రసాద్ (హారికాప్రసాద్) మాట్లాడుతూ తాను గతంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పనిచేశారని అక్కడ అంతగా సేవ చేసే అవకాశం రాలేదన్నారు. అందుకే లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి పేరిట క్లబ్‌ను ప్రారంభించామన్నారు. ఈ క్లబ్ ఏర్పాటుకు ఎన్నో సూచనలు, సలహాలు అందించిన ఉషారాజుకి కతజ్ఞతలు తెలిపారు. క్లబ్ తొలి అధ్యక్షులుగా నియమితులైన కరణం శోభారాణి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి తొలి మహిళా అధ్యక్షురాలిగా తాను నియమితులు కావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం క్లబ్ నూతన కార్యవర్గంతో గత డిస్ట్రిక్ గవర్నర్ ఉమామహేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ డి. సూర్యప్రకాష్, రీజియన్ చైర్‌పర్సన్ తూముల శ్రీనివాసరావు, రిటైర్డ్ అదనపు జిల్లా వైద్యాధికారి చింతాడ కష్ణమోహన్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జగన్‌మోహనరావు, జామి భీమశంకర్, ఎసీబీ సీఐ భాస్కరరావు, డాక్టర్ అన్నంనాయుడు, కోట పార్వతీశ్వరరావు (జెఎన్‌టీనాయుడు), జెమ్స్ కాలేజీ ఫౌండర్ డాక్టర్ సుధీర్, పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

- లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి నూతన కార్యవర్గం ఇదే :

వ్యవస్థాపక అధ్యక్షులుగా కె.ఎస్.ఎస్.వి.ప్రసాద్, అధ్యక్షులుగా కరణం శోభారాణి, ఉపాధ్యక్షులుగా-1 వావిలాపల్లి జగన్నాధనాయుడు, ఉపాధ్యక్షులుగా 2 గెడ్డాపు శ్రీకష్ణప్రసాద్, సెక్రటరీగా రౌతు శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా తర్లాడ అప్పల చంద్రశేఖరనాయుడు, మెంబర్ షిప్ కమిటీ చైర్మన్‌గా కె.పార్వతీశ్వర రావు, క్లబ్ ఎల్‌సీఐఎఫ్ కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ ఎం.సత్యస్వరూప్, క్లబ్ సర్వీస్ చైర్‌పర్సన్‌గా పాలిశెట్టి మధుబాబు, క్లబ్ మార్కెటింగ్ కమ్యూనికేషన్స్ చైర్‌పర్సన్‌గా ఎస్.బ్రహ్మాజీ, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా జి.బాలగాంధీ, క్లబ్ డైరక్టర్‌గా డాక్టర్ సీహెచ్ కష్ణమోహన్, వీరితో పాటు 23 చార్టర్ మెంబర్స్‌ను ఎన్నుకున్నారు.

253వ రోజు గడపగడపలో జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

- పూల వర్షాన్ని కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్న లబ్ధిదారులు..

విశాలాంధ్ర-కవిటి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ దంపతులు పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పై లబ్ధిదారులు అడుగడుగునా పూల వర్షాన్ని కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ మేరకు గురువారం కవిటి మండలం కొజ్జిరియా గ్రామ సచివాలయం పరిధిలో కొజ్జిరియా పంచాయతీ కొత్తకొజ్జిరియా గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అడుగడుగునా లబ్ధిదారులు నేతలపై పూల వర్షాన్ని కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. 253వ రోజు కొనసాగిన కార్యక్రమంలో నేతలు ప్రతి గడపకు వెళ్లి సంబంధిత కుటుంబ సభ్యుల యోగక్షేమాలను తెలుసుకుంటూ ఇంకేమైనా అవసరమా అంటూ ప్రశ్నిస్తూ ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా లబ్ధిదారులకు అందిన పథకాలు వివరించారు. రానున్న 2024 ఎన్నికల్లో జగనన్నను దీవించి ప్రతిష్టాత్మకమైన విజయాన్ని అందించాలని లబ్ధిదారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, కంచిలి మండల ఎం పి పి పైలా దేవదాస్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ యన్ బాబురావు,ఇచ్ఛాపురం మండల జడ్పీటీసీ ప్రతినిధి ఉప్పడ రాజ రెడ్డి,సర్పంచ్ ఉప్పడ నీలా పద్మనాభం,ఇచ్ఛాపురం మండల జేసీఎస్ అధ్యక్షుడు ఆశి పురుషోత్తం, దక్కత నూకయ్య,పిట్ట దేవేంద్ర రెడ్డి,ఎన్ని అశోక్, మురపల లచ్చయ్య,బతకల భాస్కర్‌రావు, రంపత్ని చిట్టిబాబు, ఎంపీడీఓ సూర్య నారాయణ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం శాపం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరుతో ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నాయని యు.టి.ఎఫ్ ఆవేదన వ్యక్తం చేసింది. యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని గురువారం సమాయత్త సమావేశాన్ని ప్రచార జాతాను ప్రారంభించారు. బంగ్లా రోడ్డు వద్ద యు.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ జెండా ఊపి కార్, బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యా, ఉపాధ్యాయ విభాగాలను సర్వ నాశనం చేసే విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం సాగుతుందని విమర్శించారు. విద్యా వ్యవస్థ బాగు పర్చేది ఉపాధ్యాయ వర్గాలే అని, ఆర్థిక విధానాలను సాకుగా చూపి ఉపాధ్యాయులను అవస్థలు పాలు చేస్తున్నారని, సి.పి.ఎస్ రద్దుతో జి.పి.ఎస్ తేవాలన్న రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం సహేతుకం కాదని, అటువంటి నిర్ణయాలు తమ పాలిట, విద్యార్థుల పాలిట శాపంగా మారి విద్యా వ్యవస్థ కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. హిందూపురం, ఇచ్ఛాపురంల నుండి ప్రారంభమైన యాత్రలు 29న విజయవాడ చేరుకుంటాయని, అక్కడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పెద్ద ఎత్తున సభ జరుగుతుందని ఆయన వివరించారు. స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అప్పారావు, కిషోర్, బాబూరావు, మురళీ ప్రకాష్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గిరిధర్, ఏ. శ్రీనివాస్ తదితరులతో పాటు యు.టి.ఎఫ్ స్థానిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఎంబిబిఎస్ రెండో విడత కౌన్సెలింగ్

విశాలాంధ్ర-టెక్కలి: ఆంధ్రప్రదేశ్ లో ఎంబిబిఎస్ రెండో విడత కౌన్సిలింగ్ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఆందోళనలో భాగంగా టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు గురువారం నిరసన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వై ఎస్ ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నిర్వహించిన ఎంబిబిఎస్ రెండో విడత కౌన్సిలింగ్‌లో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని రిజర్వేషన్ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల ప్రవేశాల్ని ఖరారు చేశారని సబ్ కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఓపెన్ కాంపిటీషన్ కేటగిరిలో ముందుగా అడ్మిషన్లు జరుపుకుండా రిజర్వుడు కేటగిరీలో అడ్మిషన్లు పూర్తిచేసిన తర్వాత ఓపెన్ కాంపిటీషన్ అడ్మిషన్ లు పూర్తి చేయటం వల్ల రిజర్వ్‌డ్ కేటగిరిలో అర్హులైన అభ్యర్థులు ఓపెన్ కాంపిటీషన్లో సీటు దక్కించుకోలేకపోయారని, ఫలితంగా రిజర్వుడు కేటగిరిలో సుమారు 80 మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందని వారు వివరించారు .ఎస్సీ ,ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అధికారులు అన్యాయం చేయటం పట్ల కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సూచన మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం జీవో నెంబర్ 151 రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని ,ఈ జీవో ప్రకారం ఒకసారి అభ్యర్థులు పెట్టిన ఆప్షన్ ఎవరు మార్చడానికి అధికారం లేదని, అయితే యూనివర్సిటీ అధికారులు అందుకు విరుద్ధంగా విద్యార్థుల ఆప్షన్లు మార్చి అక్రమాలకు పాల్పడ్డారని వారు పేర్కొన్నారు .ఎంబిబిఎస్ రెండో విడత కౌన్సిలింగ్ ను తక్షణం రద్దు చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం తిరిగి రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహించాలని వారు సబ్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి స్పందించి తగు చర్యలు తీసుకొని బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి డా. పేడాడ పరమేశ్వరరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదన్ రావు, టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ దిలీప్, మహిళా కాంగ్రెస్ టెక్కలి నియోజకవర్గ నాయకురాలు టీ .కవిత, పివీఎస్ సరోజినీ , దీర్ఘాసి వెంకట్రావు, టీ. వినయ్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.

ఓట్లు సీట్లే కాదు ఆస్తులు కూడా సంరక్షించాలి : సిపిఎం బస్సు జాత

విశాలాంధ్ర - ఆమదాలవలస: ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు సీట్లు తప్ప ఆస్తులను సంరక్షించే ఆలోచన చేయటంలేదని ఉక్కు సంరక్షణ బస్సుయాత్ర నిర్వాహకులు లోకనాథం అన్నారు. గురువారం ఆమదాలవలసలో జాత నిర్వహించారు.,ఆంధ్రుల ఆస్తి విశాఖపట్నం అని స్టీల్ ప్లాంట్ వెక్కిరిస్తే తర్వాత విశాఖపట్నం యొక్క రూపురేఖలే మారిపోయి కళావిహీనం చెందుతాయి అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇటు శ్రీకాకుళం విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన 32 మంది చనిపోయారు అప్పుడు ఏర్పడిన ఉక్కు కర్మాగారం నిర్మాణం జరిగిందన్నారు. ఆ రకంగానే ఐదు వేల కోట్ల రూపాయలు బడ్జెట్ పెట్టారు. ఆ డబ్బులు ఎవరివి మనవి ఆ డబ్బుల్ని, ఆస్తి తీసుకొచ్చి ఈరోజు అమ్మేసే ప్రయత్నం కేంద్రం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, పంచాయది లత, జగన్, గోవిందరావు, సింహాచలం, తేజ శ్వరరావు, అమ్మ నాయుడు జనార్దన్ రావు తదితరులు ఉన్నారు.

ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : చదువుతో పాటు సంస్కారం కూడా ముఖ్యమని, సాంప్రదాయాలను పాటించడం ద్వారా ఉత్తమ జీవన విధానం అలవడుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. గురువారం రత్తకన్న మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో వినాయక విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రథో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమీషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్లు తాడి ఆదిరెడ్డి, భూదేవి, చిడిపోతు జగన్‌లతో కలిసి ఛైర్‌పర్సన్ పాల్గొన్నారు. వినాయక ప్రతిష్ట సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు.

బిఆర్‌ఏయులో ఘనంగా గురజాడ జయంతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డిక అద్దయ్య మహారాజా పాఠశాల (విజయనగరం) సంస్కృత ఉపాధ్యాయుడు జక్కు రామకృష్ణ వర్సిటీ అధ్యాపకులు డాక్టర్ యూ శాంతి, డాక్టర్ జి లీలా ప్రసాదరావు, డాక్టర్ బీవీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నేడు ఫ్రీ రిపబ్లిక్ డే ఎంపికలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: న్యూఢిల్లీలో వచ్చే ఏడాది జనవరి 26వ తేదీన జరగనున్న రిపబ్లిక్ డే వేడుకల్లో నిర్వహించనున్న ఫెరేడ్ క్యాంపులో పాల్గొనే ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లకు ప్రిఆర్డి ఎంపిక వర్సిటీలో జరుగుతుందని వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం అనురాధ తెలిపారు. వర్సిటీలోని క్రీడా మైదానంలో ఈ నెల 22న ఉదయం 9:30 గంటలకు నిర్వహించే ఈ ఎంపికలకు మహిళ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరు కావాలన్నారు.

బిఓఎస్ సూచనలమేరకు సిలబస్లో మార్పులు : వీసీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో పీజీ కోర్సుల సిలబస్ ను బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుల సూచనల మేరకు మార్పులు చేర్పులు చేపట్టాల్సి ఉందని విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకట్రావు అన్నారు. వర్సిటీలో అకడమిక్ వ్యవహారాలపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బి ఓ ఎస్ సభ్యుల సమావేశాలు నిర్వహించామన్నారు. అక్కడమిక్ క్యాలండర్ సెమిస్టర్ వారీగా సిలబస్ల పూర్తి విద్యార్థుల అటెండెన్స్ తదితర అంశాల పట్ల అధ్యాపకులు కచ్చితత్వం ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ రాజేంద్రప్రసాద్ వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డికి అద్దయ్య, డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్, డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ రావు సిడిసి డిన్ ప్రొఫెసర్ పి సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా వరి సాగు

విశాలాంధ్ర-జలుమూరు: మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ వరి సాగు ఆశాజనకంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగు ప్రారంభం నుంచి వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో పంటలు బాగున్నాయి. జలుమూరు మండలంలో ఎక్కువ మంది వ్యవసాయ ఆధారంగానే జీవనోపాధిని పొందుతున్నారు. ఓవైపు వంశధార నదీ ప్రవాహం, మరోవైపు ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందటంతో పంటలు ఆశాజనకంగా ఉన్నాయి.

దారి మళ్లిన రూ.300 కోట్ల మద్యం ఆదాయం

- ఈ నెల 14న విశాఖ నుంచి ముంబై ప్రత్యేక విమానంలో తరలింపు
- తక్షణమే సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సంచలన ఆరోపణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మద్యం అమ్మకాలలో వచ్చిన ఆదాయం సుమారు 300 కోట్ల రూపాయలను అక్రమంగా విశాఖ నుంచి ముంబైకి తరలించారని. రాష్ట్ర ప్రభుత్వంపై తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. శ్రీకాకుళం నగరంలో గల హెూటల్ నాగవళి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనలో ఉండగానే నగదు అక్రమ తరలింపు కొనసాగిందన్నారు. ఒకవైపు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులను బనాయించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మద్యంపై వచ్చిన ఆదాయాన్ని హవాలా రూపంలో తరలిస్తోందని ఆరోపించారు. ఈ నెల 14వ తేదీన ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి ముంబైకి 300 కోట్ల రూపాయలను తరలించారన్నారు. ఆ ప్రత్యేక విమానంలో ఎవరు ప్రయాణించారో..? ఈ విధంగా ఎన్నిసార్లు ఎన్ని వందల కోట్ల రూపాయలు తరలించారో..? నిగ్గు తేలాల్సిన అవసరం ఉందన్నారు. వాస్తవాలు బయటపడాలంటే తక్షణమే సిబిఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక విమానంలో నగదు తరలింపు విషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో వివరణ ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా డిజిటల్ నగదు లావాదేవీలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం పరిస్థితి విరుద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా మద్యం అమ్మకాల విషయంలో డిజిటల్ లావాదేవీలు కాకుండా కేవలం నగదు ద్వారానే లావాదేవీలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం ద్వారా వార్షిక ఆదాయం 58 వేల కోట్ల రూపాయలు సమకూరుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో మద్యం ద్వారా వచ్చే ఆదాయం కేవలం 32 వేల కోట్ల రూపాయలు మాత్రమే చూపిస్తోందన్నారు. అంటే మిగిలిన 26 వేల కోట్ల రూపాయలు ఎటు వెళుతున్నాయో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఉందన్నారు. అలాగే సీదరి అప్పలరాజుతోపాటు రాష్ట్ర మంత్రులు తమ బాధ్యతలను మరిచి చంద్రబాబునాయుడును విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై విమర్శలు చేయడం కాకుండా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి సంబంధించి మంత్రి సీదరి అప్పలరాజు శ్రీకాకుళంలోనే తనతో ముఖాముఖికి రాగలరా..? అని రామ్ సవాల్ చేశారు. ఈసమావేశంలో గాలి వెంకటరెడ్డి, బోడేపూడి దొరబాబు, ఎల్.వేణు గోపాల్, ఏ రాంబాబు, ఎర్రయ్య, శ్రీరాములు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళం ఎచ్చెర్ల నియోజకవర్గంలో జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అక్రమరాస్టుకు నిరసనగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ శిబిరంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సంఘీభావం తెలియజేశారు.